క్లుప్తంగా

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి



పోలింగ్ కేంద్రం పరిశీలిస్తున్న కమిషనర్

రాయికల్: పట్టణంతోపాటు, మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని ఎంపీడీవో, రాయికల్ కమిషనర్ సంతోష్‌కుమార్ సూచించారు. సోమవారం మండలంలోని కుమ్మరిపల్లి, పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు.

ప్రజాచైతన్య వేదిక పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

రాయికల్: పట్టణంతో పాటు, మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో ప్రజల సమస్యలపై రూపొందించిన కరపత్రాన్ని సోమవారం రాయికల్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద ఆవిష్కరించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు 21 అంశాలతో కూడిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చింతకుంట సాయికుమార్, వివిధ పార్టీల నాయకులు ఎద్దండి భూంరెడ్డి, కోల శ్రీనివాస్, మచ్చ నారాయణ, మ్యాకల రమేశ్, కుర్మ మల్లారెడ్డి, ఇంతియాజ్, దివాకర్, నాగభూషణం పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో జాతర ఉత్సవాలు



కలిగోటలో సామూహిక వ్రతాల్లో భక్తులు

కథలాపూర్: మండలంలోని కలిగోటలో శ్రీ సత్యనారాయణస్వామి, భూషణరావుపేటలో కరికొండ లక్ష్మీనృసింహస్వామి జాతరలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కలిగోటలో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం చేశారు. ఆలయాల్లో పూజలు చేసేందుకు భక్తులు బారులు తీరారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు. ఈ ఉత్సవాల్లో ఆయా గ్రామాల ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

ఓటర్ల చైతన్యానికి వాల్ రైటింగ్



గోడలపై రాయించిన రమణ

కోరుట్ల: శాసన సభ ఎన్నికల వేళ ఓటర్లలో చైతన్యం నింపేందుకు పట్టణానికి చెందిన ప్రేరణ సోషల్ అర్గనైజేషన్ ఆధ్వర్యంలో వాల్ రైటింగ్ చేపట్టారు. ఓటరు ఓడిపోకు–ప్రలోభాలకు లొంగిపోకు, స్వార్థ నాయకులు వద్దు– నిస్వార్థ నాయకులే ముద్దు, నోటుకెందుకు తొందర– మంచి నాయకున్ని ఎన్నుకో ముందర అనే నినాదాలను ఓటర్లను ఆకట్టుకునేలా గోడలపై రాస్తూ, ఓటర్లలో చైతన్యం నింపేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నామని ప్రేరణ యూత్ సోషల్ అర్గనైజేషన్ అధ్యక్షుడు తిరునగరి రమణ పేర్కొన్నాడు. ఈ వాల్ రైటింగ్ ఓటర్లను కొంత వరకైనా ఆలోచింపజేస్తుందని పేర్కొన్నాడు.

నేడు ధర్మపురికి మహారాష్ట్ర సీఎం రాక

ధర్మపురి: పట్టణంలో నేడు నిర్వహించనున్న మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే బహిరంగ సభకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సోగాల కుమార్‌కు మద్దతుగా మంగళవారం ధర్మపురికి రానున్నారు. ధర్మపురిలోని జాతీయ రహదారి పక్కనున్న భారత్ పెట్రోల్ పంపు వద్ద సభా వేదికను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 1 గంటలకు ధర్మపురికి చేరుకోనున్నట్లు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం తెలిపారు. సీఎం రాక సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి భారీగా తరలించానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

అభివృద్ధిని గెలిపించండి



బాబాను పార్టీలోకి ఆహ్వానిస్తున్న చల్మెడ



కొలనూర్‌లో వినోద్‌కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ ప్రచారం

- బీఆర్‌ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

రుద్రంగి(వేములవాడ): ఓటర్లు ఆలోచించి.. అభివృద్ధిని గెలిపించాలని బీఆర్‌ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు కోరారు. రుద్రంగి, వేములవాడ, మేడిపెల్లిల్లో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. రుద్రంగిలోని ప్రహ్లాదపర్వతంపై వెలసిన శ్రీలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్న నాగవెళ్లి వేడుకలకు హాజరయ్యారు. ఆలయ చైర్మన్ కొమిరె శంకర్ స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. రుద్రంగి ఎంపీపీ గంగం స్వరూపారాణి, జెడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ గంగారాం, ఏఎంసీ వైస్‌చైర్మన్ కంటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చల్మెడ సతీమణి ప్రచారం

వేములవాడ: బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి సునీల కోనరావుపేట మండలం మల్కపేటలో ప్రచారం చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు.. ముదిరాజ్‌ల మద్దతు

బీజేపీ సీనియర్ నాయకుడు, మైనార్టీ సెల్ పట్టణ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ బాబా సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకు చల్మెడ లక్ష్మీనర్సింహారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఎంపీపీ బండ మల్లేశం, నాయకులు అక్రమ్, షకీల్, షాహిద్, మధు, సంధాని ఉన్నారు. వేములవాడలోని బద్దిపోచమ్మ ప్రాంతంలోని ముదిరాజ్‌లు చల్మెడ లక్ష్మీనర్సింహారావుకు మద్దతు పలికారు.

ఆలోచించి ఓటేయండి

కోనరావుపేట: అభివృద్ధి పనులు చేస్తున్న ప్రభుత్వాన్నే గెలిపించాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. కోనరావుపేట మండలం కొలనూర్, ధర్మారం, మలకపేట, నిజామాబాద్, బావుసాయిపేటల్లో జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణతో కలిసి ప్రచారం చేశారు. మండలంలోని నిజామాబాద్‌లో బీఆర్‌ఎస్ మండల నాయకురాలు నేరెళ్ల జ్యోతి ప్రచారం చేశారు.

తండ్రి గెలుపు కోసం తనయ ప్రచారం

మేడిపల్లి: బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు మద్దతుగా ఆయన కూతురు నిహారిక మేడిపల్లి, భీమారం మండలాల్లో ప్రచారం చేశారు. తుల ఉమ కోడలు తేజశ్విని తో కలిసి గ్రామాల్లో మహిళా సంఘాల సభ్యులను కలిసి మద్దతు కోరారు.

కథలాపూర్: మండలంలోని గంభీర్‌పూర్‌లో చల్మెడ లక్ష్మీనరసింహరావుకు మద్దతుగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ స్థానిక నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ తుల ఉమ, ఎంపీపీ జవ్వాజి రేవతి, సర్పంచ్ పోతు సింధూజ తదితరులు పాల్గొన్నారు.

ఆదరించి ఆశీర్వదించండి

- వేములవాడ బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావు

వేములవాడ: ఆదరించి.. ఆశీర్వదిస్తే వేములవాడ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటానని బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్‌రావు కోరారు. వేములవాడలో పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం ప్రచారం చేపట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, రాపెల్లి శ్రీధర్, పిన్నింటి హన్మండ్లు, అన్నారం శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీలో చేరిన యువకులు

వేములవాడరూరల్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువకులు బీజేపీలో చేరారు. పార్టీ మండలాధ్యక్షుడు జక్కుల తిరుపతి, యూత్ నాయకులు తోట శేఖర్ తదితరులు ఉన్నారు.

లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న వికాస్‌రావు

రుద్రంగి(వేములవాడ): రుద్రంగిలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి నాగవెళ్లి వేడుకలకు చెన్నమనేని



వికాస్‌రావు సమక్షంలో బీజేపీలో చేరుతున్న యువకులు



వేములవాడలో వికాస్‌రావు ప్రచారం

వికాస్‌రావు హాజరయ్యారు. ఆలయ చైర్మన్ కొమిరె శంకర్ స్వామి వారి చిత్ర పటాన్ని అందజేశారు. బీజేపీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నంద్యాడపు వెంకటేశ్, పార్టీ మండలాధ్యక్షుడు అల్లూరి అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

కోనరావుపేట: మండలంలోని వట్టిమల్ల, అజ్మీరాతండా గ్రామాల్లో మాజీ జెడ్పీటీసీ పల్లం అన్నపూర్ణ, సింగిల్‌విండో డైరెక్టర్ గొట్టె మహేశ్వరీ ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన 50 మంది యువకులు విద్యాసాగర్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. బైరగోని సురేశ్, మిర్యాల్‌కార్ బాలాజీ తదితరులు ఉన్నారు.

వారిది ధనబలం.. నాది ప్రజాబలం

- కాంగ్రెస్ వేములవాడ అభ్యర్థి ఆది శ్రీనివాస్

కోనరావుపేట(వేములవాడ): ఈ ఎన్నికల్లో ప్రత్యర్థులు డబ్బు సంచులను నమ్ముకుంటే.. తాను మాత్రం ప్రజలను నమ్ముకున్నానని వేములవాడ కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ఆదరించి.. గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటానన్నారు. కోనరావుపేట మండలం ఎగ్లాస్‌పూర్, కోనరావుపేట, శివంగాలపల్లి, మల్కపేట, ధర్మారం గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కోసం వచ్చిన వాళ్లు ఎన్నికలు కాగానే వారి ప్రాంతాలకు వెళ్లిపోతారని, తాను మాత్రం ఇక్కడే ఉంటానని స్పష్టం చేశారు. ఆపద సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్నానన్నారు. కరోనా సమయంలో ఎవరూ అందుబాటులో లేకున్నా తాను మాత్రం ఇక్కడే ఉండి.. ఆపదలో ఉన్న వారికి సాయం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. కోనరావుపేట మండలం కోనసీమగా మారుస్తామని ప్రకటించి.. ఎలాంటి పనులు చేయలేదన్నారు. అబద్దపు



కోనరావుపేటలో మాట్లాడుతున్న ఆది శ్రీనివాస్

హామీలతో గెలిచిన ఎమ్మెల్యే పరాయి దేశంలో ఉండి పాలన సాగించారని విమర్శించారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మాజీ జెడ్పీటీసీ గొట్టె రుక్మిణి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల నాయకులు మ్యాకల ప్రభాకర్, ఎలయ్య, నిత్యానందం, రాస రవీందర్‌రెడ్డి, లింబయ్య, ప్రదీప్, సత్యం పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకుడు

మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన వార్డు సభ్యుడు కుమ్మరి దయాకర్ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఇటీవల బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసిన దయాకర్ హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి పార్టీ కండువా కప్పుకున్నారు. యువ నాయకులు అజయ్, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు ఉన్నారు.

కథలాపూర్‌లో ఆది శ్రీనివాస్ సతీమణి ప్రచారం

కథలాపూర్: మండలంలోని సిరికొండ, కథలాపూర్ గ్రామాల్లో వేములవాడ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను గెలిపించాలని ఆయన సతీమణి ఆది వనజ ఇంటింటా ప్రచారం చేశారు. మహిళలకు బొట్టు పెట్టి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు.



జగిత్యాల పొలస్తేశ్వరస్వామి ఆలయంలో భక్తుల పూజలు



ఇబ్రహీంపట్నం అంజన్న గుడిలో దీపాలంకరణ



చింతకుంట తారకేశ్వరస్వామి ఆలయంలో పూజలు



కోరుట్లలో అయ్యప్ప దీక్ష స్వీకరిస్తున్న భక్తులు

కార్తీక పౌర్ణమి వేడుకలు

జగిత్యాల రూరల్/కోరుట్ల/కోరుట్ల టౌన్/పెగడపల్లి/కథలాపూర్/ ఇబ్రహీంపట్నం: కార్తీక పౌర్ణమి వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. దీపారాధన చేశారు. దేవాలయాల్లో తులసీ కల్యాణం జరిపించారు. తులసి చెట్టు, ఉసిరి చెట్టు వద్ద దీపాలను వెలిగించి మొక్కులను చెల్లించుకున్నారు. కోరుట్ల అయ్యప్ప ఆలయంలో 150 మంది అయ్యప్ప దీక్షలు స్వీకరించారు. జిల్లా కేంద్రంలోని పలు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పొలాస గ్రామ శివారులోని శ్రీ పొలస్తేశ్వరస్వామి ఆలయంలో కరీంనగర్ జిల్లా న్యాయమూర్తి ప్రతిమ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వెంకన్న సన్నిధిలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు





కోరుట్ల రూరల్: మండలంలోని వెంకటాపూర్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహోత్సవాల్లో భాగంగా సోమవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో అభిషేకం, విశేష అలంకరణ, కుంకుమార్చన, నిత్యహోమం నిర్వహించారు.సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం డోలోత్సవం, బలిహరణ, అశ్వ వాహన సేవ నిర్వహించారు.భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్ తోట శారద, ఆలయ కమిటీ అధ్యక్షుడు కటుకం రాజేశ్,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దండం పెడతా.. ఒక్క అవకాశం ఇవ్వండి



వెంగళాయిపేటలో ఓటు అభ్యర్థిస్తున్న లక్ష్మణ్‌కుమార్

- ధర్మపురి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

పెగడపల్లి: దండం పెట్టి కోరుతున్న నాలుగుసార్లు ఓటమి చెందానని ఒక్కసారి తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ప్రజాసేవ చేసేందుకు భాగ్యం కల్పించాలని ధర్మపురి అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రజలను కోరారు. మండలంలోని బతికపల్లి, వెంగళాయిపేట గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ నాలుగు పర్యాయాలు ఓటమి చెందిన తాను ధర్మపురి ప్రజల వెన్నంటి ఉండి ప్రజాసమస్యలపై పోరాటం చేసినట్లు గుర్తు చేశారు. సోనియాగాంధీ ప్రకటించిన కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు పథకాలను అమలు చేసి తీరుతుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను అడుగడుగున మోసం చేసిందని ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నందగిరి, వెంగళాయిపేట గ్రామాలకు చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ గజ్జల స్వామి, బతికపల్లి సర్పంచి శోభారాణి, నాయకులు రాములుగౌడ్, ప్రభాకర్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, తిరుపతి, కుమార్, రాజేందర్, కిషన్, కృష్ణహరి, మల్లేశం, మల్లారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'బహుజన బిడ్డ ఆది శ్రీనివాస్‌ను గెలిపించాలి'

- కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి కరం, విజయ్ ఆజాద్

మేడిపల్లి: నాలుగు సార్లు ఓడిపోయినా ప్రజల మధ్యే ఉంటూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాటం చేస్తున్న బహుజన బిడ్డ, వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కొమొరెడ్డి కరం, కొమొరెడ్డి విజయ్ ఆజాద్ కోరారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఇద్దరు దొరల మధ్య ఒక బీసీ బిడ్డ రాజ్యాధికారం కోసం పోరాటం చేస్తున్నాడని, బీఆర్‌ఎస్, బీజేపీ అభ్యర్థులు సూట్‌కేస్ నాయకులని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు మంచి చెడూ తెలుసని, వేములవాడ గడ్డపై బహుజన బిడ్డ ఆది శీనన్న గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

మల్లాపూర్: మండలంలోని గుండంపల్లిలో సర్పంచ్ దనరేకుల మల్లు–సంతోష్‌యాదవ్ స్వగృహంలో సోమవారం అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ పడిపూజకు గురుస్వామి వినోద్ నేతృత్వంలో వందలాది అయ్యప్ప దీక్షదారులు హాజరయ్యారు. అయ్యప్ప భక్తుల శరణుఘోషతో ఆ ప్రాంగణమంతా మారుమ్రోగింది.



పడిపూజలో పాల్గొన్న భక్తులు

జగిత్యాలకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

సారంగాపూర్: సారంగాపూర్, బీర్‌పూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు జగిత్యాల జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన కాంగ్రెస్ ర్యాలీకి భారీగా తరలివెళ్లారు. వాహనాలపై కాంగ్రెస్ కార్యకర్తలు జీవన్‌రెడ్డికి ఓటు వేయాలని కోరుతూ నినాదాలు చేస్తూ జగిత్యాలకు తరలివెళ్లారు.

ఆరు గ్యారంటీలు పక్కాగా అమలు చేస్తాం

కోరుట్ల/ ఇబ్రహీంపట్నం: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు పక్కాగా అమలు చేస్తామని కోరుట్ల కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు అన్నారు. సోమవారం రాత్రి కోరుట్లలో హైదర్‌గూడ, హాజీపురా, అల్లమయ్యగుట్ట ఏరియాల్లో, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ప్రచారం చేశారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపిస్తే ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జనసమితి పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు కంతి మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, కాంగ్రెస్ కోరుట్ల పట్టణాధ్యక్షుడుతిరుమల గంగాధర్, మండలాధ్యక్షులు కొంతం రాజం, కాంగ్రెస్, టీజేఎస్ నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 6 గ్యారంటీ పథకాలను తప్పనిసరిగా అమలు



కోరుట్లలో మాట్లాడుతున్న నర్సింగరావు

చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని 13, 14, 15 వార్డుల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో సీపీఐ నాయకుడు చెన్నా విశ్వనాథం, కౌన్సిలర్ తిరుమల వసంత, నాయకులు పాల్గొన్నారు.

షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తాం

మెట్‌పల్లిరూరల్/ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాగానే మూతబడ్డ చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కోరుట్ల నియోజకవర్గ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ అన్నారు. మెట్‌పల్లి మండలం పెద్దాపూర్,వేంపేట ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట, ఎర్దండి, వేములకుర్తి గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. రెండున్నర లక్షల ఉద్యోగాల భర్తీతో పాటు, విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు, కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్‌లు, ఆరోగ్య బీమా, రుణమాఫీ, వరికి మద్దతు ధర అందజేస్తామన్నారు. భారీ మెజార్టీతో తనను గెలిపించాలని కోరారు.మల్లన్న ఆలయంలో పూజలు చేశారు. మున్నూరుకాపు, ముదిరాజ్, బెస్త కులస్తులకు సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని అర్వింద్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పలు వ్యాఖ్యలు చేసినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయంపై స్పందించిన ఆయన,ప్రజలు రాష్ట్ర వ్యాప్తంగా రోడ్లపైకి వచ్చి మీ భరతం పడుతారని వ్యాఖ్యానించారు. గల్లీ నుంచి డిల్లీ ఎన్నికల వరకు ప్రతి ఒక్కరు బీజేపీకే ఓటేయాలని కోరారు.



మాట్లాడుతున్న బీజేపీ అభ్యర్థి, ఎంపీ అర్వింద్

కథలాపూర్‌లో కేంద్ర పోలీస్ బలగాలు కవాతు

కథలాపూర్: మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం కేంద్ర పోలీస్ బలగాలు కవాతు నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ వద్ద కోరుట్ల సీఐ ప్రవీణ్‌కుమార్, కథలాపూర్, కోరుట్ల ఎస్సైలు కిరణ్‌కుమార్ జెండా ఊపి కవాతును ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులు కేంద్ర పోలీస్ బలగాల అధికారిని శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. కేంద్ర బలగాలు కథలాపూర్ పోలీస్‌స్టేషన్ నుంచి బస్టాండ్ మీదుగా గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ వరకు కవాతు నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు నాయకులతో పాటు ప్రజలు సహకరించాలని పోలీసులు కోరారు.



ఇన్‌చార్జి అధికారిని సన్మానిస్తున్న విద్యార్థులు